నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY , JUNE 20, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES

## దివ్యాంగులకు అడిగినవన్నీ..

- వెయ్యి మందికి ఉపకరణాలు
- పంపిణీ చేయనున్న మంత్రి కేటీఆర్

..మధ్యపేజీలో





ప్రారంభోత్సవానికి ముస్తాబు : ఎల్లారెడ్డిపేటలోని స్కూల్ క్యాంపస్‌లో ఉత్సాహంగా విద్యార్థులు



- నేడు విద్యా దినోత్సవం

## కొంగొత్తగా ఎల్లారెడ్డిపేట బడి

- మన ఊరు- మన బడితో మారిన రూపురేఖలు
- మంత్రి కేటీఆర్ చొరవ.. ₹8.50 కోట్లతో నిర్మాణం
- అంగన్‌వాడీ నుంచి పదో తరగతి వరకు చదువుకునేలా సముదాయం
- నేడు రామన్న చేతుల మీదుగా ప్రారంభోత్సవం

విశాలమైన తరగతి గదులు, అధునాతన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, ఆధునిక క్రీడా ప్రాంగణం, మోడ్రన్ డైనింగ్ హాల్ ఇలా సకల వసతులతో ఎల్లారెడ్డిపేట స్కూల్ క్యాంపస్ సిద్ధమైంది. నిజాం కాలం నాటి భవనం శిథిలమవగా, దాని స్థానంలో మంత్రి కేటీఆర్ చొరవతో 'మన ఊరు– మన బడి'లో భాగంగా సరికొత్త భవనం రూపుదిద్దుకున్నది. నేడు అమాత్యుడు రామన్న చేతుల మీదుగా ప్రారంభించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ చేసింది.

- ఎల్లారెడ్డిపేట, జూన్ 19

## నేడు జిల్లాకు మంత్రి కేటీఆర్

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మొదట ఎల్లారెడ్డిపేట మండలానికి ఉదయం 11గంటలకు చేరుకుంటారు. 'మన ఊరు–మనబడి' కార్యక్రమంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవన సముదాయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు సిరిసిల్ల పట్టణానికి చేరుకుంటారు. స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో వెయ్యి మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వివిధ సహాయ పరికరాలను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత 3.30 గంటలకు రాజీవ్‌నగర్ రోడ్డులోని మినీ స్టేడియంలో వాలీబాల్ అకాడమీని ప్రారంభిస్తారు. మంత్రి పర్యటన సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఎడ్యుకేషన్ హబ్

### విద్యాసంస్థలకు నిలయంగా సిరిసిల్ల

స్వరాష్ట్రంలో సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్‌లా మారింది. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో విద్యారంగం బలోపేతమైంది. నాడు పాత భవనాలు, అరకొర వసతుల మధ్య డిగ్రీ వరకు చదవడమే గగనమైన దుస్థితి నుంచి నేడు పలకతో వచ్చి పట్టాతో వెళ్లే స్థితికి వచ్చింది. అద్భుతమైన భవనాలు, అత్యాధునిక వసతుల మధ్య కార్పొరేట్‌కు దీటుగా రూపుదిద్దుకున్నది. ఉన్నత విద్యతోపాటు సాంకేతిక, వ్యవసాయ, వైద్య, వృత్తివిద్య అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కేజీ టూ పీజీ క్యాంపస్, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ కళాశాల, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో విద్యాక్షేత్రంగా మారింది. అటు పరిశ్రమలతో పారిశ్రామిక ప్రాంతంగా, విద్యాసంస్థల ఏర్పాటుతో కార్మిక క్షేత్రం స్ఫూర్తిగా నిలుస్తున్నది.

- రాజన్న సిరిసిల్ల, జూన్ 19 (నమస్తే తెలంగాణ)/ తెలంగాణ చౌక్

- అమాత్యుడి చొరవతో రాష్ట్రంలోనే విద్యారంగంలో అగ్రగామి
- నాడు డిగ్రీ కళాశాలలకే పరిమితమై.. నేడు పీజీ విద్యకు నెలవుగా
- చేరువైన ఉన్నత విద్య
- అందుబాటులోకి ఇంజినీరింగ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, వ్యవసాయ, మెడికల్, నర్సింగ్ కాలేజీలు
- రాష్ట్రంలోనే తొలి ఫైన్ ఆర్ట్స్ కళాశాల
- తలమానికంగా కేజీ టూ పీజీ క్యాంపస్
- కార్పొరేట్‌కు దీటుగా వసతులు
- జిల్లావాసుల హర్షాతిరేకాలు

..మధ్యపేజీలో

## హరితహారానికి అంకితమవుదాం



- ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా పాలుపంచుకోవాలి
- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు

వేములవాడ : చెక్కపల్లి రహదారిలో కౌన్సిలర్లతో కలిసి మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు, చైర్‌పర్సన్ మాధవి

..వివరాలు 2లో

## సిరిసిల్లకు హరిత పురస్కారం



ప్రశంసాపత్రం అందుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కమిషనర్ వెల్దండి సమ్మయ్య

సిరిసిల్ల బల్దియా 'బెస్ట్ గ్రీనరీ మున్సిపాలిటీ హరితోత్సవం' అవార్డు సాధించింది. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించిన మున్సిపాలిటీలకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర సర్కారు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ అవార్డులను ప్రదానం చేసింది. డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ చేతుల మీదుగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కమిషనర్ వెల్దండి సమ్మయ్య అవార్డును అందుకున్నారు.

- సిరిసిల్ల టౌన్, జూన్ 19